

# కాళేశ్వరంతో తెలంగాణ ముఖచిత్రం మార్చిన

# భగీరథుడు కేసీయార్

## కాంగ్రెస్-బిజెపిల డ్రామాలను తెలంగాణ ప్రజలు నమ్మరన్న సిద్ధిరాములు

గ్రామీణ తెలంగాణాను సస్యశ్యామలం చేసిన అద్భుతమైన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టే అంటారు రాములు. ఒక పంట కూడా కష్టమనుకునే గ్రామాల్లో రెండు పంటలు పండించుకునేలా చేసిన దేవుడుకేసీయారే అంటారాయన. అటువంటి కేసీయార్ పై బురద జల్లడానికి కాంగ్రెస్-బిజెపిలు కలిసి కాళేశ్వరంపై విమర్శలు చేయడం దుర్మార్గమని సిద్ధిరాములు మండి పడుతున్నారు. కాళేశ్వరంపై దర్యాప్తునకు ఆదేశించిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు సిద్ధిరాములు. నీళ్లు..నిధులు..నియామకాల నినాదంతో రాష్ట్రాన్ని సాధించిన కేసీయార్ కాళేశ్వరంతో నీళ్లు తెచ్చి.. తెలంగాణ అభివృద్ధికి




వేల కోట్ల నిధులు కేటాయించి.. నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విజనరీ అని సిద్ధిరాములు ప్రశంసిస్తున్నారు. వందేళ్ల కాంగ్రెస్ పార్టీ చేయలేని పనిని కేసీయార్ పదేళ్లలోనే చేసి చూపించారని అది తట్టుకోలేకనే కాంగ్రెస్ నాటకాలాడుతోందంటారు సిద్ధిరాములు.



తెలంగాణ వెనుకబాటుకు నిరక్షరాస్యతే కారణమన్న ఆలోచనతోనే



రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించి పేదల చదువకు పెద్ద పీట వేసిన నేత







కేసీయార్ అని సిద్ధిరాములు కొనియాడారు. రైతులను ఆదుకోడానికి రుణమాఫీ చేయడమే కాకుండా వ్యవసాయానికి పెట్టుబడి అందించడానికి రైతు బంధు పథకం తెచ్చారని ఆయన గుర్తు చేశారు.





## అవకాశం ఇస్తే ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతా

రామన్న ఎన్నికల్లో తనకు కుత్బుల్లాపూర్ డివిజన్ ()286 లేదా పేట్ బషీరాబాద్ డివిజన్ (287) లలో ఎక్కడి నుండి అయినా పోటీకి అవకాశం ఇస్తే రాఘవేంద్ర కాలనీని ఎలాగతే ఉత్తమ కాలనీగా తీర్చిద్దానో అలానే తనకు అప్పగించిన డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా



అభివృద్ధి చేసి చూపిస్తానని సిద్ధిరాములు అంటున్నారు. డివిజన్ లోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రతీ కుటుంబానికీ తానే పెద్ద కొడుకుగా ఉంటూ ఏ



సమస్య వచ్చినా పరిష్కరిస్తానని సిద్ధిరాములు భరోసా ఇస్తున్నారు. దేవుడు తనకు తిరుగులేని శక్తిని ప్రసాదించాడని ఆ శక్తిని ప్రజల సంక్షేమానికే వినియోగిస్తానని సిద్ధిరా ములు అంటున్నారు. తనకు అవకాశం ఇస్తే తనపై పార్టీ నాయకత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టి చూపిస్తానంటున్నారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405

